ఫిబ్రవరి 10 నుంచి సెల్ట్ తరగతులు

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 30: ఉస్మానియా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాలలోని సెంటర్ ఫర్ ఇంగ్లిష్ లాంగ్వేజ్ ట్రైనింగ్ (సెల్ట్)లో వచ్చే నెల 10వ తేదీ నుంచి తరగతులను నిర్వహించనున్నట్లు సెల్ట్ డైరెక్టర్ ప్రొఫెసర్ సవిన్ సౌడ ఒక ప్రకటనలో తెలిపారు. 'ఎ సర్టిఫికెట్ కోర్స్ ఇన్ ఇంగ్లిష్ కమ్యూనికేషన్ స్కిల్స్ అండ్ పర్సనాలిటీ డెవలప్‌మెంట్' పేరుతో నిర్వహించే రెండు నెలల కోర్సుకు ప్రతిరోజూ ఉదయం ఆరున్నర గంటల నుంచి ఎనిమిది గంటల వరకు ప్రత్యేక బ్యాచ్‌ను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న వారు వచ్చే నెల 8వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. వివరాలకు 79899 03001, 98497 52655 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

వివిధ కోర్సుల పరీక్ష ఫలితాల విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 30: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీసీటీసీఏ, బీహెచ్ఎంసీటీ కోర్సుల ఆరో సెమిస్టర్ మేకప్, పీజీడిప్లొమా ఇన్ యోగా, దూరవిద్య ఎంసీఏ మొదటి, మూడో సెమిస్టర్, పీజీడీసీఏ మొదటి, రెండో సెమిస్టర్ పరీక్ష ఫలితాలతో పాటు డేటా సైన్స్ కోర్సు పరీక్ష రీవాల్యుయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

బ్యాచిలర్ ఆఫ్ ఇంటీరియర్ డిజైనింగ్ పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 30: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బ్యాచిలర్ ఆఫ్ ఇంటీరియర్ డిజైనింగ్ కోర్సు పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు మొదటి సెమిస్టర్ మెయిన్ పరీక్షలను వచ్చే నెల 11వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

ఎంసీఏ పరీక్ష ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 30: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంసీఏ పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంసీఏ (సీబీసీఎస్) (రెండేళ్ల కోర్సు) మొదటి, మూడో సెమిస్టర్ మెయిన్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్ష ఫీజును ఈనెల 19వ తేదీలోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. ఈ పరీక్షలను వచ్చే నెల లోనే నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

మహాత్మా జ్ఞానోదయం కలిగించు

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు.. మహాత్ముడికి బీఆర్ఎస్ శ్రేణుల వినతిపత్రాలు
- నివాళులర్పించిన ఎమ్మెల్యేలు, నాయకులు

గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్ఎస్ నాయకులు

గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ కంది శైలజ

చిలకలగూడలో వినతిపత్రం ఇస్తున్న కార్పొరేటర్ హేమ

చిక్కడపల్లి, జనవరి 30: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఎమ్మెల్యే ముఠా గోపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గాంధీనగర్ డివిజన్ బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షుడు గడ్డమీది శ్రీనివాస్ ఆధ్వర్యంలో గాంధీనగర్ డివిజన్‌లోని కెనరా బ్యాంక్ వద్ద మహాత్మా గాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ముఠా గోపాల్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు చేయాలని, ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధనాలకు నిరసనగా గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడం పూర్తిగా విఫలం చెందిందన్నారు. ఈ ప్రభుత్వం అన్నివర్గాలను మోసం చేసిందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు ముఠా జయసింహ, ముఠా నరేశ్, ముచ్చకుర్తి ప్రభాకర్, శ్రీకాంత్, పున్న సత్యనారాయణ, పాశం రవి, విట్టల్, జహంగీర్, గౌస్, హనుమంతు,కుమార్, సంతోశ్, కుమారస్వామి, చందు, శ్రీనివాస్, ప్రసాద్, మిద్దె సురేశ్ పాల్గొన్నారు.

గాంధీనగర్‌లోని గాంధీ విగ్రహం వద్ద బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నగేశ్ ముదిరాజ్ నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ తప్పుడు హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ తర్వాత అమలు చేయకుండా మోసం చేసిందన్నారు.

బౌద్ధనగర్‌లో..

ఉస్మానియా యూనివర్సిటీ: మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. బౌద్ధనగర్‌లోని గాంధీజీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి 'మహాత్మా.. అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వానికి జ్ఞానోదయం కలిగించు'అంటూ వేడుకున్నారు. స్థానిక కార్పొరేటర్ కంది శైలజ మాట్లాడుతూ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నేటితో 420 రోజులు పూర్తి చేసుకుందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన గ్యారంటీ కార్డు, 420 హామీలను వదిలేసి, అటెన్షన్ డైవర్షన్ డ్రామాలతో కాలం వెళ్లదీస్తున్నదని మండిపడ్డారు. సీఎంతో సహా మంత్రులు, నాయకులు అబద్ధాలు చెబుతూ ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.

మహనీయుడు

బేగంపేట్: సత్యం అహింసను ఆయుధాలుగా చేసుకొని దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన గొప్ప మహనీయుడు మహాత్మా గాంధీ అని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. గాంధీ వర్ధంతి సందర్భంగా సికింద్రాబాద్‌లోని ఎంజీ రోడ్డులో గల గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ సహాయ నిరాకరణతో ప్రజలను ఉద్యమం వైపు నడిపించి, బ్రిటీష్ పాలన నుంచి దేశానికి విముక్తి కల్పించారని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు అరుణ, మల్లికార్జున్‌గౌడ్, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, కిషోర్‌కుమార్, ఆంజనేయులు, విజయ్‌చారి, మహేశ్‌యాదవ్, శేఖర్ పాల్గొన్నారు.

హామీలతో వంచిస్తున్న కాంగ్రెస్

ముషీరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను వంచిస్తుందని బీఆర్ఎస్ గ్రేటర్ నేత ఎంఎన్ శ్రీనివాసరావు ఆరోపించారు. 420 హామీలు ఇచ్చి 420 రోజులవుతున్నా అమలు చేయకుండా మోసం చేస్తుందని మండిపడ్డారు. గురువారం భోలక్‌పూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలను మభ్యపెడుతూ ఇచ్చిన హామీలను విస్మరిస్తున్నారని, కేవలం ప్రకటనలకే పరిమితమవుతున్నారని ఆరోపించారు. ప్రజల దృష్టి మరల్చడానికే ప్రశ్నిస్తున్న, ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపుతున్న బీఆర్ఎస్ నేతలపై తప్పుడు కేసులు పెడుతూ దాడులకు దిగుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శివానంద్, మాధవ్ పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేత ఎంఎన్ శ్రీనివాసరావు

సికింద్రాబాద్‌లో..

సికింద్రాబాద్: నియోజకవర్గ పరిధిలోని అడ్డగుట్ట, మెట్టుగూడ, తార్నాక, సీతాఫల్‌మండి, బౌద్ధనగర్ డివిజన్ల పరిధిలో గాంధీ వర్ధంతి నిర్వహించారు. కార్పొరేటర్లు ప్రసన్నలక్ష్మి, సునీత, హేమ, శైలజ గాంధీజీ చిత్రపటాలకు నివాళులర్పించారు. కార్పొరేటర్లు మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు అమలు చేయనందుకు కేటీఆర్ పిలుపు మేరకు గాంధీ విగ్రహానికి వినతిపత్రాలు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కరాటే రాజు, రవి, లక్ష్మి, లలిత, సరోజిని తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్, బీఆర్ఎస్ నాయకులు

బన్సీలాల్‌పేట్: విద్యార్థులకు, నిరుద్యోగులను మోసం చేసి ఎన్నికలకు ముందు 420 హామీలిచ్చి అధికారంలోకి వచ్చి 420 రోజులైనా అమలుచేయని కాంగ్రెస్ ప్రభుత్వానికి మహాత్మా గాంధీ జ్ఞానోదయం కలిగించాలని బీఆర్ఎస్వీ అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. గురువారం బీఆర్ఎస్వీ నాయకులు చెవిలో పువ్వులు పెట్టుకుని, సికింద్రాబాద్‌లోని గాంధీ దవాఖాన వద్ద ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేసి తమ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ ఏటా రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను ఇస్తామని మాట తప్పారని, ఇరవై వేల మెగా డిఎస్సీ ఇస్తామన్నారని, నిరుద్యోగ బృతి నాలుగు వేలు ఇస్తామని మోసగించారని అన్నారు. మహిళలకు ఉచితంగా స్కూటీలను ఇస్తామన్నారని, అనేక మోసపూరిత వాగ్దానాలు చేసి నిండా ముంచారని విమర్శించారు. విద్యార్థులకు, నిరుద్యోగుల కోసం పోరాడుతామని తెలిపారు. బీఆర్ఎస్వీ నాయకులు తుంగ బాలు, వాసుదేవరెడ్డి, కడారి స్వామి, రఘురామ్, విజయ్, దశరథ్, జంగయ్య, స్వామి, సతీశ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం వహించవద్దని సకాలంలో వైద్యం చేయించుకోవాలని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ సూచించారు. గురువారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన కార్యాలయంలో బేగంపేట్, అమీర్‌పేట్ డివిజన్లకు చెందిన 13 మంది లబ్ధిదారులకు రూ.3.93 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీ చేశారు. ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, సంతోష్‌కుమార్, శేఖర్‌ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

– బేగంపేట్, జనవరి 30:

కుష్టు వ్యాధిపై అవగాహన ర్యాలీ

కుష్టు వ్యాధి అవగాహన ర్యాలీ ప్రారంభిస్తున్న గాంధీ దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ రాజకుమారి

బన్సీలాల్‌పేట్, జనవరి 30: ఐఏడీవీఎల్ తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో గురువారం గాంధీ దవాఖానలో నిర్వహించిన కుష్టు వ్యాధి నిరోధక అవగాహన ర్యాలీని సూపరింటెండెంట్ డాక్టర్ సీహెచ్ఎన్ రాజకుమారి ప్రారంభించారు. బయటి రోగుల విభాగం, మహాత్మా గాంధీ విగ్రహం మీదుగా ప్రధాన భవనం వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా డీవీఎల్ విభాగం హెచ్ ఓడి, ప్రొఫెసర్ సుధారాణి మాట్లాడుతూ కుష్టు అనేది ఒక సాధారణ చర్మ వ్యాధి మాత్రమేనని, దానిపై అపోహలు వీడాలని అన్నారు. వ్యాధికి గాంధీ దవాఖానలో ఉచితంగా చికిత్స పొందవచ్చని అన్నారు. ఈ ర్యాలీలో అధ్యాపకులు, పీజీలు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

బయోడైవర్సిటీ క్లబ్ సభ్యత్వ నమోదు ప్రారంభం

బయోడైవర్సిటీ క్లబ్ సభ్యత్వ నమోదు పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఓయూ అధికారులు

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 30: ఓయూ బయోడైవర్సిటీ క్లబ్ వార్షిక సభ్యత్వ నమోదు ప్రక్రియను అధికారులు గురువారం ప్రారంభించారు. ఈ క్లబ్ ద్వారా విద్యార్థుల్లో పర్యావరణ స్పృహను పెంపొందించేందుకు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తారు. సభ్యత్వ నమోదు ప్రక్రియకు సంబంధించిన పోస్టర్‌ను అధికారులు ఓయూ పరిపాలనా భవనంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో వీసీ ప్రొఫెసర్ కుమార్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.నరేశ్‌రెడ్డి, ఓఎస్డీ ప్రొఫెసర్ జితేందర్‌కుమార్‌నాయక్, సెంటర్ ఫర్ బయోడైవర్సిటీ అండ్ కన్జర్వేషన్ స్టడీస్ డైరెక్టర్ ప్రొఫెసర్ శ్రీనివాసులు, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఎ.విజయ్‌భాస్కర్‌రెడ్డి, ఐక్యూఏసీ డైరెక్టర్ ప్రొఫెసర్ శిరీష తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాసన్‌కు డాక్టరేట్

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 30: ప్రముఖ పారిశ్రామికవేత్త పీఆర్ శ్రీనివాసన్‌కు యునైటెడ్ థియోలాజికల్ రీసర్చ్ యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ లభించింది. 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ రంగాల్లో నిష్ణాతులను గుర్తించి వర్సిటీ గౌరవ డాక్టరేట్లను ప్రదానం చేస్తోంది. ఇందులో భాగంగానే ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, సృజనాత్మక రంగాల్లో విశేష సేవలందించడంతో పాటు సమాజ పురోభివృద్ధిని నడిపించే ఆవిష్కరణలు, సహకారం, అవకాశాలను సృష్టించడంలో కృషిని గుర్తించి డాక్టరేట్ ప్రదానం చేశారు. రిటైర్డ్ న్యాయమూర్తి మధుసూదన్‌రావు, వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ దీపక్ ఫ్రాన్సిస్ చేతుల మీదుగా శ్రీనివాసన్ పట్టాను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.

ఈఎస్ఐ ఉద్యోగుల ఆందోళన

బన్సీలాల్‌పేట్: ఈఎస్ఐ దవాఖాన, డిస్పెన్సరీల్లో 20 లక్షల మంది కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న బీమా వైద్యసేవల శాఖను మూసివేసి కార్పొరేషన్ ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తున్నామని టీఎన్‌జీఓ బీమా వైద్య సేవల శాఖ (ఈఎస్ఐ) డైరెక్టరేట్ యూనిట్ వ్యవస్థాపక అధ్యక్షుడు కె.వీరన్నగౌడ్ అన్నారు. మూడో రోజు గురువారం డైరెక్టరేట్ కార్యాలయం వద్ద భోజన విరామ సమయంలో ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన వ్యక్తం చేశారు.

ఉద్యోగ విరమణ..

ముషీరాబాద్, జనవరి 30: బీఎస్ఎన్ఎల్‌లో పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందిన ఆర్.వెంకటేశ్వర్‌ను సన్మానిస్తున్న బీఎస్ఎన్ఎల్ ఉద్యోగుల సంఘం నాయకుడు పొట్లకాయల వెంకటేశ్ ముదిరాజ్, నాయకులు ఎం.మోహన్‌దాస్, నారాయణ స్వామి, జీపీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ సక్కుబాయికి ఘన సన్మానం

బన్సీలాల్‌పేట్: ఉద్యోగ విరమణ చేసిన వైద్య ఆరోగ్య శాఖ సీతాఫల్‌మండి క్లస్టర్ ఎస్‌పీహెచ్‌ఓ డాక్టర్ సక్కుబాయిని గురువారం బోయిగూడలోని ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది సన్మానించారు.

టీజీఎస్ఆర్టీసీ ఈడీ ఉద్యోగ విరమణ

సమావేశంలో మాట్లాడుతున్న ఈడీ వినోద్‌కుమార్

సిటీ బ్యూరో, జనవరి 30 (నమస్తే తెలంగాణ): టీజీఎస్ ఆర్టీసీ గ్రేట్ హైదరాబాద్, హైదరాబాద్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సి.వినోద్‌కుమార్ శుక్రవారం పదవీ విరమణ చేయనున్నారు. ఈ మేరకు ఆయనకు టీజీఎస్ఆర్టీసీ అధికారులు గురువారం జూబ్లీ బస్‌స్టేషన్‌లోని కంటోన్మెంట్ డిపో వద్ద ఘనంగా సన్మానించారు. 37 ఏండ్లుగా ఆర్టీసీకి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో టీజీఎస్ఆర్టీసీ సికింద్రాబాద్ రీజియన్ రీజినల్ మేనేజర్ రాజశేఖర్, హైదరాబాద్ రీజియన్ రీజినల్ మేనేజర్ సుచరిత, ఆర్టీసీ అధికారులు శ్రీనివాసరావు, వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత న్యాయ అవగాహన సదస్సు

ఉచిత న్యాయ అవగాహన సదస్సులో మాట్లాడుతున్న కళాశాల డైరెక్టర్ విష్ణుప్రియ

చిక్కడపల్లి, జనవరి 30: బాగ్‌లింగంపల్లి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ లా కళాశాలలో ఉచిత న్యాయ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రెండు రోజుల సదస్సు గురువారం ముగిసింది. జెండర్ ఈక్వాలిటీ అంశంపై పలువురు వక్తలు ప్రసగించారు. కళాశాల డైరెక్టర్‌విష్ణు ప్రియ మాట్లాడుతూ న్యాయవృత్తి చాలా ఉన్నతమైందని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రతినెల ఉచిత అవగాహను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా పలువురు ఫ్యాకల్టీలు ప్రసంగించి, విద్యార్థులు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫీసెస్ సమర్పణ గడువు పొడిగించాలి

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 30: ఓయూ పరిధిలోని 2018 బ్యాచ్ పీహెచ్‌డీ విద్యార్థుల ఫీసెస్ సమర్పణ గడువును పొడిగించాలని పరిశోధక విద్యార్థులు డిమాండ్ చేశారు. ఓయూ వీసీ ప్రొఫెసర్ కుమార్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేశ్‌రెడ్డి, ఓఎస్డీ ప్రొఫెసర్ జితేందర్‌నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ తమ రిజిస్ట్రేషన్ ప్రక్రియ 2018లో ప్రారంభమై 2019 వరకు సాగిందని గుర్తుచేశారు. ప్రవేశాలు పొందిన మరుసటి సంవత్సరమే కరోనాతో రెండేళ్ల విలువైన సమయం కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రీ పీహెచ్‌డీ పరీక్షను 2021లో నిర్వహించారని చెప్పారు. ఫెలోషిప్‌లు లేకపోవడంతో తమ పరిశోధనను సకాలంలో పూర్తి చేయలేకపోయామని పేర్కొన్నారు. డెడ్‌లైన్ పేరుతో నిరుపేద, గ్రామీణ పేద విద్యార్థులను మానసికంగా కృంగిపోయేలా చేయొద్దని కోరారు. సంవత్సరం పాటు తమకు గడువు పొడగించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు క్రాంతినాయక్, కొమ్ము శేఖర్, వలిగొండ నరసింహ, అరుణ్, రవి, పద్మ, ప్రవీణ్, ఝాన్సీ, శ్రీనివాస్, వెంకట్, నవీన్, అలేఖ్య, ప్రశాంతి, రాఘవేంద్ర, చందు, నాగరాజు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

నవ్యనాటక సమితి 67వ వార్షికోత్సవం

చిక్కడపల్లి, జనవరి 30: యువ, ఔత్సహిక కళాకారులకు ప్రోత్సాహం అందిస్తూ, వారి ప్రతిభను పట్టం కడుతూ 66 ఏండ్లుగా సాంస్కృతిక కళారంగాలకు విశేషమైన సేవలందిస్తున్న నవ్య నాటక సమితి కృషి అభినందనీయమని రాష్ట్ర ఖజానా, లెక్కల శాఖ ఉప సంచాలకులు జి.వసుంధర అన్నారు. గురువారం నవ్యనాటక సమితి, నవ్యసాహితీ సమితి సంయుక్త వార్షిక సమావేశాన్ని చిక్కడపల్లిలో నిర్వహించారు. ప్రముఖ కర్ణాటక సంగీత విద్యాంసులు, కళైమామణి డాక్టర్ తాడేపల్లి లోకనాథశర్మను ఘనంగా సన్మానించారు. సమన్వయకర్త, ప్రముఖ నృత్య గురువు నిష్టల సుధామాల మాట్లాడుతూ సమితి 50వ జాతీయస్థాయి సంగీత నృత్య పోటీలు, లలిత సంగీత పోటీలు, గాంధర్వం సెమినార్, అన్నమాచార్య జయంతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నవ్యసాహితీ సమితి అధ్యక్షుడు డాక్టర్ ఆచార్య ఫణీంద్ర, డాక్టర్ నండూరి విద్యారణ్యస్వామి, డాక్టర్ వై.చలపతిశాస్త్రి, కామిశెట్టి గోదలక్ష్మి, నవ్య నాటక సమితి అధ్యక్షుడు వేమరాజు విజయకుమార్, కార్యదర్శి ఆర్ఎన్ సుధారాణి, కోశాధికారి యూహెచ్ హరినాథ్‌బాబు పాల్గొన్నారు.

అమరులను గుర్తు చేసుకుంటూ..

అమీర్‌పేట్, జనవరి 30: దేశ స్వాతంత్రోద్యమంలో తమ ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన అమరులను గుర్తు చేసుకుంటూ సనత్‌నగర్‌లోని టీజీపీసీబీ కేంద్ర కార్యాలయంలో రెండు నిమిషాలు మౌనం పాటించారు. జాతీయ అమరుల దినాన్ని పురస్కరించుకుని గురువారం టీజీపీసీబీ కేంద్ర కార్యాలయంలో ఉదయం 11 గంటలకు సంస్థ సభ్య కార్యదర్శి జి.రవితో కలిసి ఉద్యోగులు సమావేశమై నివాళులర్పించారు.

'దివ్యాంగులను ప్రోత్సహించాలి'

బొల్లారం, జనవరి 30: దివ్యాంగులను అన్నిరంగాల్లో రాణించేందుకు బోయిన్‌పల్లి మానసిక వికలాంగుల కేంద్రం ఎన్ఐఈపీఏడీ(నిపిడ్)కృషి చేస్తుండడం అభినందనీయమని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. గురువారం బోయిన్‌పల్లిలోని మానసిక వికలాంగుల కేంద్రంలో నిర్వహించిన 30వ ప్రత్యేక ఉద్యోగుల జాతీయ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. దేశం అభివృద్ధి చెందాలంటే దివ్యాంగులను ప్రోత్సహించాలని సూచించారు. వివిధ కార్పొరేట్ కంపెనీలకు సుమారు 150 మంది దివ్యాంగులు ఎంపిక య్యారు. వీరికి గవర్నర్, ఎన్ఐఈపీఈడీ డైరెక్టర్ డాక్టర్ బీవీ రామ్ కుమార్‌తో కలిసి ఉద్యోగ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గణేశ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

వీధి వ్యాపారులతో సమావేశం

బన్సీలాల్‌పేట్, జనవరి 30: వీధి వ్యాపారులతో గురువారం బేగంపేట్ సర్కిల్ ఉప కమిషనర్ సమ్మయ్య ఆధ్వర్యంలో టౌన్ వెండర్స్ కమిటీ సభ్యులు, పోలీసు అధికారులతో కలిసి సమన్వయ సమావేశం నిర్వహించారు. నిత్యం అధిక ట్రాఫిక్ రద్దీ ఉండే ప్రధాన రహదారులైన రైల్ నిలయం నుంచి ప్యాట్నీ సెంటర్, ఎస్‌బీఐ, ప్యారడైజ్, బేగంపేట్ పబ్లిక్ స్కూల్ రోడ్‌లలో రూట్ మ్యాప్ సర్వే నిర్వహించామన్నారు. ఆ మార్గాలను రెడ్ జోన్లుగా ప్రకటిస్తున్నామన్నారు. టీవీసీ సభ్యుడు జేమ్స్‌జాన్, నార్త్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు, గోపాలపురం, మహంకాళి, మోండా మార్కెట్ పోలీసులు, టౌన్ ప్లానింగ్ ఏసీపీ, అధికారులు, వీధి వ్యాపారులు తదితరులు హాజరయ్యారు.

పౌరహక్కులపై అవగాహన సదస్సు



అమీర్‌పేట్, జనవరి 30: అమీర్‌పేట్ సోనాబాయమ్మ బస్తీలో గురువారం పౌరహక్కుల అవగాహన శిబిరం జరిగింది. ఈ కార్యక్రమంలో అమీర్‌పేట్ డిప్యూటీ తహసీల్దార్ మాధవి పాల్గొని బస్తీవాసులకు పౌరహక్కుల వినియోగంపై అవగాహన కల్పించారు. పౌరులుగా తమకున్న హక్కుల వినియోగంలో ఎటువంటి సహాయ సహకారాలైనా ప్రభుత్వం అందిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘం నాయకులు గొలుసుల సత్యనారాయణ, సోనాబాయమ్మ బస్తీ ప్రతినిధులు నర్సింహ, రాజేశ్వరి, గుడిగె సత్యనారాయణయాదవ్, బస్తీ మహిళలు పాల్గొన్నారు.

IN THE COURT OF THE DISTRICT CONSUMER COMMISSION AT WARANGAL

C.C.No.21 of 2024

Between:
Nallapu Bhavana ...Complainant
And
The Branch Manager State Bank of India and others ..Opposite Parties

To,
Ratnam Services, D.No. SCB-4-11-051, H. No.34, 1st Floor, Syndicate Bank Colony, West Maredpally, Secunderabad - 500026.

NOTICE

WHEREAS the Complainant has filed the above case against you and others for deficiency of service along with damages which is posted on 24.02.2025 at 10:30 A.M for your appearance before the Honourable Commission. On the said date you have to appear either personally or through your Advocate, failing which the matter will be heard and decided exparte.

// BY ORDER OF THE COURT \\
Sd/- **PADMA ARAVIND** Advocate, H.No: 8-11-180, Warangal.
Cell: 9849152264